# రాంపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



రాంపల్లి ఆర్‌ఎల్‌నగర్ కాలనీలో నేత్ర వైద్య శిబిరం

కీసర : గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకురావడం అభినందనీయమని రాంపల్లి సర్పంచ్ మునుగంటి జ్యోతిసురేశ్ పేర్కొన్నారు. మండల పరిధి రాంపల్లి గ్రామంలోని ఆర్‌ఎల్‌నగర్ కాలనీల్లో నగరంలోని డాక్టర్ ఎ ఎస్‌రావునగర్ కాలనీకి చెందిన మాక్సీ ఐ విజన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నగర ప్రాంతానికి చెందినవారు గ్రామీణ ప్రాంతాలను దత్తత తీసుకొని ఉచితంగా వైద్య శిబిరాలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు టీయూటీఎఫ్ జిల్లా మహాసభ